Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# పాల్కురికి సోమన దృష్టిలో స్త్రీ

డాక్టర్ ఎన్. దీపిక, తెలుగు సహ ఆచార్యులు, బి.జె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వ), నారాయణగూడ,

హైదరాబాద్. చరవాణి: 90328 22036, Email Id: dr.deepbjr24@gmail.com

## ఉపోద్ఘాతం

సోమనాథుని కాలము 1160 నుండి 1240 వరకు అని చారిత్రకాధారాల ద్వారా తెలుస్తుంది. ఇతను అప్పటికే ఉన్నటువంటి వీర శైవ మతాన్ని మరింత ఉద్ధరించడం కోసం తన కవితాశక్తిని సంపూర్ణంగా వినియోగించిన కవిశేఖరుడు. అతని కవిత్వం చదువుతూ ఉంటే పాండిత్యమే కాకుండా, భక్తి తత్వమూ తొణికిసలాడుతూ ఉంటుంది. వీరశైవ మతాన్ని నలుదిశలా వ్యాపింప చేయడానికి అతనికి బసవని పైగల భక్తి ఎంత ఉపకరించిందో, ఆతని పాండిత్యమూ అంత సహకరించింది. అతని కన్నా ముందు నన్నెచోడుడు మొదలైన కవులు శైవ కావ్యాలు, భాష్యాలు రచించినా, ఎన్నో మహిమలను చూపించినా అవి అంతగా మత ప్రచారానికి దోహదపడలేదు. దానితో అటు పండితులకు ఇటు పామరులకు వీరశైవం వ్యాప్తి చెందేటట్లు చేయవలసిన భారం పాల్కురికిసోమనాథుని పై పడింది.

తెలుగులో తొలి కవిత్వోద్యమం శైవకవిత్వోద్యమమే. శైవ మతం విస్తరించడానికి ఆధారపడినవి, వేదాలు, పురాణ కథలే. వేదాలలో శివుడి గురించి వివిధ రకాలుగా ప్రస్తావించారు. అంటే శివుడినే కేంద్రంగా చేసుకొని ఇవి అభివృద్ధి చెందాయి. శైవ మత వ్యాప్తికి ఎంతో నిబద్ధతతో పనిచేసిన శైవ భక్తులు నయనారులుగా ప్రసిద్ధులైనారు. వీరు 63 మంది వీరి కథలను శెక్కిళారు, పెరియ పురాణంలో పొందుపరిచాడు. పూర్వ చాళుక్యులకు తమిళ దేశపు చోళులతో ఏర్పడిన సాంస్కృతిక, రాజకీయ వైవాహిక సంబంధాల కారణంగా ఈ శైవభక్తుల కథలు తెలుగు ప్రాంతాలకు కూడా వ్యాపించాయి. కవితా వస్తువునే కాక, కవిత్వ రచనను ఆరంభించడానికి సంకల్ప సన్నివేశాలను శైవీకరించింది కూడా వీరశైవ కవిత్వోద్యమమే. శివ కవులు శివ భక్తిని, శైవ సిద్ధాంతాలను పరమత అసహనంతో ప్రకటిస్తూ శైవమత ప్రచారాన్ని వీరా వేశంతో సాహిత్యాన్ని మాధ్యమంగా చేసుకుని ప్రచారం చేశారు. తిరుగుబాటు, ఉద్రేకం కేవలం మత విషయాలలోనే కాక వారు సాహిత్య విషయాలలోనూ చూపి దేశీకవిత్వోద్యమాన్ని నడిపారు. సోమన దేశీయ పదాలను ఉపయోగిస్తూ చక్కని వస్తువులను తీసుకొని కథను భక్తి వైపు మరలిస్తూ ముగ్ధ భక్తుల కథలను చాలా అందంగా పొందుపరిచారు. జనుల ప్రయోగంలో ఉన్న భాషను వాడారు. వ్యాకరణ విరుద్ధమైన పదాలు, మిశ్రమైన సమాసాలు, మాండలిక పదాలు వారి కావ్యాల్లో చోటుచేసుకున్నాయి. ఇది ఒక విప్లవాత్మకమైన మార్పు. వీరి ప్రభావంతోనే ద్విపదకు తెలుగు నుడికారానికి ఆదరణ పెరిగింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

బసవపురాణం – పండితారాధ్య చరిత్ర

నన్నెచోడుని తర్వాత కావ్యవిషయాన్ని గురించి గట్టిగా అభిప్రాయాలను చెప్పిన కవి పాల్కురికి సోమనాథుడు. సాధ్యమైనంతవరకు స్వయంపద్ధతి అవలంబించాలన్నదే ఆయన ఆశయం. వస్తువు, భాష, ఛందస్సు అనే అంశాల పట్ల సోమనకు నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. వర్ణవ్యవస్థను పూర్తిగా నిరసించి వర్ణాతీత వ్యవస్థకోసం సాహిత్యం కృషిచేయాలని భావించాడు. సోమన వర్ణవ్యవస్థలో అస్పృశ్యతకు లోనైన వాళ్లను ఆదరించాడు. తన సాహిత్యంలో భక్తికి కులం అడ్డుకాదన్నాడు. పురాణాలనుండికాక వాస్తవజీవితాలనుండి ఇతివృత్తాలను స్వీకరించాలని అభిప్రాయపడ్డాడు. శివుడే పరదైవమని నమ్మిదానిని నిరూపించడానికి వీరశైవమత దీక్షకు పూనుకోవడమేకాకుండా, అవసరమైన ఆ లక్ష్యంకోసం ఆత్మార్పణ చేసుకోవడానికైనా సిద్ధపడే స్థిరమైన భక్తితత్వం కలిగిన ముగ్ధభక్తుల పాత్రలను పోషించడంలో సోమనవంటి కవి మరొకడులేడు. ఆ పాత్రల ముగ్ధత్వాన్ని కన్నులకు కట్టినట్లుగా చిత్రిస్తూ,రచనలో, కథాసంవిధానంలో వాడే జానుతెనుగు పదజాలాలు చదివే పాఠకులను కూడా ముగ్ధత్వంలో బంధించేవిగా ఉంటాయి. అనుప్రాసలను, అంత్యప్రాసలను వాడుతూ ద్విపదలో వ్రాసిన ఛందస్సు భక్తిమార్గాలకు కదిపోషకంగా ఉండటం, రచనలో ధ్వనితో భక్తిని ఆపాదింపజేయడం, ఆస్వాదింపజేయడం శబ్దరచనామాధుర్యం, సౌందర్యంతో చైతన్యపరచడం,భక్తిని ప్రత్యక్షంగా, సూటిగా, పఠితలకు అందింపజేయడం వీరి కవితావైదుష్యానికి మచ్చుతునకలు. కథలో ఊహాజనితమైన పాత్రలుకాక వాస్తవిక సమాజంలోని వ్యక్తులు ఉండాలనికోరుకున్నాడు. వాళ్ళజీవితాలతోనే తత్త్వాన్ని ప్రదర్శింపజేయడం సోమన ఉద్దేశం. అందుకోసమే సోమన రెండు మహాగ్రంథాలను రాశాడు. అవి బసవపురాణం, పండితారాధ్యచరిత్రలు. ఇందు చెప్పిన కథలు అతనికి కొంతకాలం పూర్వము నివసించిన మహాభక్తుల జీవితచరిత్రలే. సోమన తనకంటే కొద్దిముందు నుండియు తెలుగుదేశమున వీరశైవ ప్రభావము, బసవ ప్రభావము పండితుని ప్రభావము వలన వీరశైవమతాన్ని అధికంగా వ్యాప్తి చెందించినట్లుగా తెలుస్తుంది. సోమన మతోద్ధరణకోసం తన కవితా శక్తినంతా ధారవోసిన వాఙ్మయి. భక్తకవియేకాకుండా, మహాపండితకవి కూడా. ఏ మతం వృద్ధిచెందాలంటే ఆ మతానికి చెందిన భావనలు, విశ్వాసాలు ప్రజల్లో సృష్టించాలి. అందులో సమాజంలో సామాన్యజనమే అధికంగా ఉంటారు. ప్రజానాడి తెలిసినవాడు కనుకనే అప్పటివరకు ఉన్నటువంటి మార్గకవిత్వానికి నీళ్లొదిలి పూర్తి దేశీకవిత్వాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాడు. సమాజంలో ఏవిధంగా అయితే ధనికులకంటే పేదలకు (బలహీనవర్గాలకు) ప్రభుత్వపథకాలు చేరువవుతాయో ఆవిధంగా సామాన్యులకు అర్థమయ్యే సరళభాషను ఎంచుకొని అప్పటి సమకాలీనులతో భళా! అనిపించుకున్న కవిశేఖరుడు సోమన.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page

వీరశైవయుగం సాగుతున్న కాలంలోనే కొందరు కవులు జైన ధర్మానుయాయులు కావ్యాలను రాశారు. ఆ ధోరణి సోమనాథునికి ప్రేరణ కలిగించి ఉండవచ్చు. అయితే ప్రజలను ఆకర్షించే భాష, వస్తువుపై ప్రత్యేకదృష్టి సారించాడు.తర్వాత దానికనుగుణంగానే రచనలుచేసి మతదర్శనం, భక్తిప్రస్థానమని నిరూపించి ఆవేశప్రధానమైన కవితను మతోద్యమానికి మాధ్యమంగా వాడాడు. సామాన్యులలో వీరశైవం ప్రచారం కావడానికి బసవపురాణం పండితులలో మతవిజ్ఞానం పెంపొందడానికి పండితారాధ్యచరిత్ర రచించారు. దేశీయతను అవలంబించడం, అభిమానించడం శైవకవుల స్వభావం దేశీప్రక్రియలను దేశీఛందస్సులలో వెలయించడం వారిఅభిమతం. ఇతని యుగంలో సోమనాథుని ప్రయోగాలే ప్రమాణాలుగా నిలిచాయి. అతనికి ముందే మొదలైన ప్రక్రియలకు అతడు పరిణతిని కలిగించి ఆదర్శంగా నిలిచాడు.

ఒక తెలుగుకవి సొంతంగా నిర్మించిన వీరశైవ, దేశీద్విపద స్వతంత్రపురాణం మన బసవపురాణం. ఇది దేశీయం, నవీనం అయినా కావ్యనిర్మాణ ప్రక్రియగా రూపొందింది. బసవపురాణాన్ని సప్తపర్ణిలాగా ఏడశ్వాసాల కావ్యంగా సోమనాథుడు సంభావించాడు. అయితే సమకాలీనభక్తుల చరిత్రలు బసవనితో ముడిపడిఉన్నట్లు, పురాతన భక్తుల చరిత్రలు కథాసందర్భానికి అనుగుణంగా చెప్పడం సోమన కథాసంవిధానశిల్పం. పురాతనభక్తులలో ముగ్ధభక్తులు కొందరున్నారు. వీరు మామూలుగా కనిపించే ఇతర భక్తులవలెకాక వీరమహేశ్వర వ్రతపారీణులై ఉన్నను సహజంగా అమాయకులు, నిరాడంబరులు. స్నిగ్ధప్రవృత్తి కలవారు. వీరంతాకూడా భక్తిపారవశ్యంతో, శివునిపై ప్రేమ, వాత్సల్యాలతోఉన్నటువంటివారు. వీరుశివుడిని చూడగానే ఒకతల్లిగా, తండ్రిగా, ప్రభువుగా, పుత్రుడిగా, ఆత్మీయుడిగా, మిత్రునిగా భావించడమే కాకుండా ముగ్ధభావంతో కీర్తించి, సేవించి, స్నేహభావంతో లాలించడం వీరి లక్షణాలు. బెజ్జమహాదేవి, గొడగూచి, దీపదకళియారు,ఉడుమూరుకన్నప్ప, కళియంబనయనారు, ముగ్ధసంగయ్య మొదలైన పాత్రలు శివునికోసం ప్రాణాలర్పించడానికైనా సిద్ధమైన త్యాగధనులు. మహాభక్తవీర శైవాగ్రేసరులు.

శివభక్తులందరూ సమానులే అన్నసూత్రాన్ని ప్రతిపాదించిన వీరశైవమతోద్యమం సమాజంలో కుల,లింగ అసమానతలను నిరసించి, శైవమతం ఏవిధమైన అసమానతలులేని సమాజంగా ఉంటుందన్నఆశను నమ్మకాన్ని ఇచ్చింది. శివభక్తులందరూ సమానులే కాబట్టి, అందులో స్త్రీపురుష అసమానతలకు తావులేదు. పురుషుడికంటే భిన్నంగా స్త్రీకి వేరయిన జీవితం లేదన్న పితృస్వామిక, సామాజికవ్యవస్థలో శివభక్తులుగా స్త్రీలకు ప్రత్యేక జీవితం ఉందని చెప్పి వీరశైవం గొప్పకదలికలకు కారణమైంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

## సోమన రచనలలో స్త్రీ:

ఆనాటి సమాజంలో సామాజికజీవనంలో వివిధవృత్తులలో ఉన్న స్త్రీలను చూశారు సోమన. స్త్రీ మనసు వెన్న. వారిలో ఉన్న అమ్మతనాన్ని భగవంతుడు, భక్తురాలి రూపంలో పొందుపరిచాడు. కుటుంబ నిర్వహణ చేసుకుంటూ, స్త్రీ రకరకాల గుణాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా శరీరాన్ని మెదడును బలోపేతం చేసుకుంటూ తననితాను వికసింప చేసుకుంటుంది. అయితే స్త్రీలు తాము పొందేటటువంటి జ్ఞానాన్ని రకరకాల పరిస్థితులనుండి వాస్తవజీవిత పరిశీలనలనుండి పొందుతున్నారు. ఆ పరిశీలనాశక్తి, జ్ఞానం తమ కవసరమైనప్పుడు ఏవిధంగా ఉపయోగిస్తారో సోమన తనకథలోని పాత్రలద్వారా తెలియపరచాడు. కాని స్త్రీలో సహజంగా ఉండే ముగ్ధత్వాన్ని మాత్రం అలాగే ఉంచాడు. నిర్దేశిత స్త్రీపాత్రలను తీసుకుంటే ప్రశ్నించడం, ఆత్మవిమర్శచేసుకోవడం, అప్పగించినపని ఎంతకష్టమైనా నెరవేర్చడం, ముఖ్యంగా మాతృత్వభావనలు మనకి ఇతని కథలలో కనబడుతాయి.

"పుడమికి నడగని భువనైకశక్తి
వారికి కరగని వరనీయశక్తి కీలలగాలని కేవలశక్తి
గాలిలోతూలని ఘనతరశక్తి యాక సంబంధని అద్భుతశక్తి
యాదిమధ్యాంత శూన్యంబైనశక్తి
అతిపురాతన తత్త్వమగు పరాశక్తి
అదే ఈ సృష్టికి మూలమైన స్త్రీశక్తి,

అని వెంకటపార్వతీశ్వరకవులు చెప్పిన మాటలు అక్షర సత్యాలు. సోమన స్త్రీలకి ప్రాతినిధ్యం ఇచ్చాడు. సమానస్థాయిని కలుగజేశాడు. వీరికాలంలో స్త్రీలు అనేక సాంఘిక సంస్కరణలకు పూనుకున్నారు. సాంఘిక అసమానతలపై యుద్ధం చేశారు. వీరంతా కూడా భక్తిమార్గాన్ని అనుసరించి, మోక్షాన్ని పొందాలని తాపత్రయపడ్డారు.

"కావ్యం యశసే అర్థకృతే వ్యవహార విధే శివేతర క్షతయే
సద్యః పర నిర్వృతయే కాంతసమ్మిత తయోప దేశయుజే"

కావ్యం మనిషికి ఆనందం ఇవ్వడమే కాకుండా, జీవన మార్గాన్ని కూడా మృదువుగా బోధిస్తుంది.

కావ్యాలు ఏవిధంగా అయితే మనకు జ్ఞానాన్ని, ఆనందాన్ని, ఖ్యాతిని, మంచి జీవనవిధానాన్ని ఇస్తాయో, ఆ విధంగానే స్త్రీలు కూడా వారియొక్క మధురమైన మాటలతో, జీవన మార్గాన్ని, నీతిని మృదువుగా బోధిస్తారు. కాబట్టి సోమన ఏప్రచారమైనా స్త్రీ ద్వారా చేస్తే తొందరగా ప్రసిద్ధి పొందుతుందనే నగ్నసత్యం ఎరిగినవాడు కనుకనే తన బసవపురాణంలో ముగ్ధభక్తుల కథలను రచించేటప్పుడు స్త్రీని ఆయుధంగా తీసుకున్నాడు. స్త్రీ అంటే శక్తి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సృష్టికిమూలం. అలాంటి శక్తివంతమైన పాత్రలద్వారా మతవ్యాప్తి జరిపించవచ్చునని కాబోలు ఇందు స్త్రీ పాత్రలను ఎక్కువగా సృష్టించాడు. ఒక తల్లి తన కొడుకు పాలుతాగనని మారాం చేస్తే, ఎన్నిరకాలుగా ఆ పిల్లవాడిని బతిమిలాడి, బుజ్జగించి, ఎన్నో ఊసులు చెప్పి పాలుతాగే విధంగా చేస్తుందో గొడగూచి కథద్వారా తెలుసుకోవచ్చు. గొడగూచి ఒకబాలిక. ముగ్ధత్వానికి ప్రతీక. తల్లిదండ్రులు చెప్పిన పనిని తలదాల్చి పాలను తీసుకెళ్లి శివునికి సమర్పించి తన మంకుతనంతో (మొండితనం) శివుడే వచ్చి పాలుతాగే లాగా చేస్తుంది. తల్లిదండ్రులు అది నమ్మక, శివుని సమక్షంలో కొట్టడానికి వెళ్ళగా భరించలేక హాలింగా! హాలింగా! అని అరుచుకుంటూ శివుని ఆలింగనం చేసుకోగా శివుడు తన లింగం లోనికి ఆహ్వానించి, గొడగూచికి మోక్షాన్ని ప్రసాదిస్తాడు.

బెజ్జమహాదేవి కథలో శివుడిని కుమారునిగాభావించి సపర్యాలు చేయడం, ఆమె శివుడి గురించి ఆలోచించేవిధానం-

"తల్లి గల్గిన నేల తపసిగా నిచ్చు?
దల్లి గల్గిన నేల తల జడల్గట్టు?
దల్లియున్న విషంబు ద్రావనే లిచ్చు?
దల్లె యుండిన దోళ్లు దాల్పనే లిచ్చు?
దల్లి పాముల నేల ధరియింపనిచ్చు?
దల్లి బూడిద యేల తాబూయనిచ్చు?
దల్లివుచ్చునె భువి దనయుని దిరియ?
దల్లి వుచ్చునె సుతు వల్లకాటికిని"

దీనిని పరిశీలిస్తే మాతృత్వభావనలు, నిర్మలమైన ముగ్ధత్వం ద్యోతకమవుతుంది.

గుడ్డవ్వ కథలో గుడ్డవ్వ శివభక్తురాలు. ఆమె గుడ్డితనంతో, కుష్టువ్యాధితో బాధపడుతూ ఉంటుంది. ప్రతిరోజు మాలవాడలో బిక్షమెత్తె ఆ గుడ్డవ్వ ఒకరోజు పొరపాటున దారితప్పి బ్రాహ్మణవీధికి భిక్షకు వెళుతుంది. అక్కడ బ్రాహ్మణులు ఆమెను చూసి, అసహ్యించుకుని కర్కశ హృదయంతో అనేక దుర్భాషలాడారు. అవమానాన్ని భరించలేక ఆమె పక్క గ్రామంలో వెలసిన సోమేశ్వరస్వామి సన్నిధికి భక్తితో ఆక్రందిస్తూ, దొర్లుకుంటూ పోయి తన ఘోషను ఆ శివునికి వినిపించింది. అప్పుడు ఆ శివుడు ప్రత్యక్షమై ఆమెకున్న కుష్టువ్యాధిని నయంచేసి కళ్ళు ఇచ్చి ఆమెకు వరాలిచ్చే శక్తిని కూడా ప్రసాదించాడు. దీనిని బట్టి మాటలు పడ్డ గుడ్డవ్వ ఏ నూతిలోనోపడి ఆత్మహత్య చేసుకోకుండా, భక్తితో శివునిసేవించి ప్రసన్నం చేసుకొని వరములు కూడా పొందినట్లుగా ఈ కథద్వారా తెలుస్తుంది. నాటి స్త్రీలలో కూడా క్రమశిక్షణ, పట్టుదల ఉండి కోరుకున్నది సాధించుకునేవారనడానికి ఈ కథ ఒక తార్కాణం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సూరసానమ్మ కథలో శివుడు మాలవాని రూపంలో వచ్చి సురసానమ్మతో పూజలందు కొనుచుండగా, బ్రాహ్మణులు సూరసానమ్మ ఇంటికి వెళ్లి మాలవానికి పూజలు ఎందుకు చేస్తున్నావని ఎదురుతిరిగితే అప్పుడు సూరసానమ్మ "ఓ బ్రాహ్మణులారా మీరు గర్వపడకండి. మీ అహంకారమే విషతుల్యమై మిమ్మల్ని చంపుతుంది. భక్తుడైనవాడు ఏ కులమైతేనేమి భక్తుని పరీక్షించు నిమిత్తం పరమేశ్వరుడు అనేకరూపాలు ఎత్తుతాడని విన్నవించింది". అంతటవారు తమతప్పు తెలుసుకొని సూరసానమ్మకు క్షమాపణా నమస్కారాలు చేశారు. ఈ కథను బట్టి శైవస్త్రీలు కులతత్వంమీద, అస్పృశ్యతమీద తీవ్రమైన యుద్ధం చేశారని తెలుస్తుంది.

నిమ్మవ్వ కథలో నిమ్మవ్వ శివుడికి నైవేద్యంకోసం పెట్టిన పదార్థాలను, ఆమె కొడుకు గోవులను కాసి, ఆకలితో వచ్చి అమ్మా అనిపిలవగా పలకకపోతే అక్కడ నైవేద్యంగా ఉన్నటువంటి బూరెలు తీసుకుని తింటుంటాడు. అంతలోనే అక్కడికి వచ్చిన నిమ్మవ్వ శివుడికి పెట్టిన పదార్థాలను ఎంగిలిచేశాడని భావించి, శివునిపై ఉన్న మూఢభక్తితో కన్నకొడుకునే కర్కశంగా చంపేస్తుంది. ఈ కథలో వీరశైవమతాచారాలు, భక్తితత్వం తొణికిసలాడుతుంది.

వీరిరచనల్లో భాష, ఛందస్సు, వ్యవహారిక పదజాలం, ఇతివృత్తం, భావం, వర్ణనలు, ఆచారవ్యవహారాలు, పాత్రల వేషభాషలు, మనస్తత్వం మొదలైన వాటికి సంబంధించిన దేశితనం కళ్ళకుకట్టినట్లుగా కనిపిస్తుంది. పురుషులకంటె స్త్రీలు అన్నివిధాలుగా అధికులని స్త్రీలను గౌరవంతో, దయతో చూడాలని ఈకథనాల ద్వారా ఉద్బోధించాడు సోమన. అంతేకాకుండా స్త్రీలు పోరాట సంస్కృతికి ఊపిరి. రాజ్యాలనిర్మాణంలోనూ, పోరాటంలోనూ స్త్రీలు అద్వితీయ పాత్రను నిర్వహించారు. అటు సంస్కృతికి, ఇటుసాహిత్యానికి,చరిత్రకు, కళలకు మూలం స్త్రీయే కాబట్టి, ఏపోరాటంలోనైనా ఆమె ప్రధానపాత్ర వహిస్తే తప్పక ఆ పోరాటానికి సజీవమైన చరిత్రగతి రూపొందుతుంది. ఈ యుగంలోని స్త్రీలు అనేక సాంఘిక దురాచారాలపై తిరగబడ్డారు. కాని కొన్ని సందర్భాలలో శివునికోసం బిడ్డలనివ్వడం, జంగముల మోసాల్లో ఇరుక్కోవడం, కఠోరనిష్ట చేసి ప్రాణాలివ్వడం వంటి ఎన్నో దురాచారాలకు కూడా స్త్రీలు ఆహుతి అయ్యారు. అయినప్పటికి మతసంస్కరణ ఉద్యమాలలో ఈ యుగంలోని స్త్రీలకు అధిక ప్రాధాన్యత ఉందని చెప్పడానికి సోమన రచనలలో మనకు కనబడుతున్న స్త్రీ పాత్రలే ప్రత్యక్ష నిదర్శనం.

ముగింపు:

సోమన పురాణ, ఇతిహాసాలలో ఉన్న స్త్రీల పాత్రలను కాకుండా, గ్రామీణ జీవన నేపథ్యంలోని స్త్రీల ఇతివృత్తాలనే వస్తువుగా తీసుకొని రచించడంవల్ల, ఇతని రచనలు పామరుల హృదయానికి చేరువకాగలిగాయి. సోమన స్త్రీని వివేకవంతురాలిగా, విజ్ఞానవంతురాలిగా, విచక్షణవంతురాలిగా, సంస్కారిగా, అభ్యుదయవాదిగా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page

అభివర్ణించాడు. తెలంగాణ ప్రాంతంలో బహుజనకులాలలో అందునా వృత్తికి సంబంధించిన కులాలలో కుటుంబ బాధ్యత, సంతాన బాధ్యత మోస్తూనే పురుషునితో సమానంగా ఆర్థిక స్వావలంబనను సాధిస్తున్నది స్త్రీ. స్త్రీ ప్రకృతికి ప్రతీక. స్త్రీని అర్థంచేసుకోవడం అంటే ప్రకృతిని అర్థం చేసుకోవడమే. వేదభూమి, కర్మభూమి, పుణ్యభూమిగా చెప్పబడుతున్న ఈ భారతావనిలోని స్త్రీని అన్ని కోణాల్లో, అన్నిరంగాల్లో, అన్నిరూపాల్లో పరిశీలించగా పాల్కురికి దృష్టిలో స్త్రీకి తర్వాత యుగాలలోని రచయితల దృష్టిలోని స్త్రీకి చాలా బేధాలు కనబడుతున్నాయి. అంగాంగ వర్ణనలు చేయడం, స్త్రీకి స్వేచ్ఛలేకపోవడం, బానిసత్వం, దాసీత్వం తర్వాతి కవుల రచనలలో మనకు ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి. కాని అంతకుముందే ఉన్న పాల్కురికి మాత్రం స్త్రీని మాతృస్వామిక వ్యవస్థకు ప్రతిరూపకంగా నిలిపాడు.

**ఆధార గ్రంథాలు:**


1. వేంకట సుబ్రహ్మణ్యం గూడ (1969).ద్విపద బసవ పురాణం,ప్రచురణ – ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. హైదరాబాద్
2. సోమనాథుడు పాల్కురికి(2010). బసవపురాణం, తెలుగు విశ్వవిద్యాలయం, ప్రచురణలు, హైదరాబాద్.
3. ప్రభాకర శాస్త్రి వేటూరి(2005). బసవ పురాణం – పరిచయం మరియు పరిశీలన, ఆంధ్ర సాహిత్య పరిషత్తు, హైదరాబాద్.
4. రామకృష్ణశర్మ, గడియారం(1998).బసవపురాణం-సాహిత్య పరిశీలన, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.